వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 05
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
సెప్టెంబర్ 11, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



# విజయ సారథి.. పార్థసారథి

- బహుముఖ ప్రజ్ఞాశాలి
- ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం
- సమర్థతే ఆయన విజయ రహస్యం
- సక్సెస్ కమిషనర్ గా గుర్తింపు

7లో..



# బీట్ బజార్.. కంపుతో బేజార్

- ముక్కు పుటాలదురుతున్నాయ్..
- రోడ్డుపైనే డ్రేనేజ్ వాటర్
- నిత్యం వేలల్లో సంచారం.. లక్షల్లో వ్యాపారం
- అయినా అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి
- పట్టించుకోని బల్దియా

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రముఖ వ్యాపార కూడలిగా గుర్తింపు కలిగిన పాతబీట్ బజార్ మురికి కూపంగా మారింది. అదీ.. ఇదీ అని కాకుండా ఇంటిల్లి పాదికి అవసరమైన నిత్యావరసర వస్తువులు రిటేల్, హోల్ సేల్ ధరల్లో ఇక్కడే లభిస్తుంటాయి. దీంతో వరంగల్ జిల్లా వాసులే కాకుండా చుట్టు పక్కల జిల్లాలకు చెందిన వ్యాపారులు, వినియోగదారులు ఇక్కడికి వచ్చి వివిధ వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. ఇక్కడ నిర్వహించే వ్యాపారాలు లక్షల్లోనే ఉంటాయంటే అతిశయోక్తి కాదు. నిత్యం వేలాదిమంది సంచరించే ఈ ప్రాంతం మురికి కూపంగా మారింది. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. మురుగు కాలువలు నిండుకొని డ్రైనేజీ వాటర్ రోడ్డు మీదే ప్రవహిస్తోంది. దీంతో బాటసారుల ముక్కు పుటాలదురుతున్నాయ్. గుంతలమయంగా మారిన ఈ రహదారిలో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. బల్దియా కార్యాలయానికి కూతవేటు దూరంలో, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ కు సమీపంలోనే పాత బీట్ బజార్ ఉన్నా పాలకులు, అధికారులు ఇటువైపు కన్నెత్తికూడా చూడడంలేదు. హోల్ సేల్ వ్యాపారాన్ని నగర శివారులోకి మార్చినప్పటికీ నిత్యం వందల సంఖ్యలో లారీలు, ఇతర వాహనాలు ఇక్కడికి చేరుకోవడంతో ట్రాఫిక్ జామ్ లతో ద్విచక్రవాహన దారులు పడరాని పాట్లు పడుతున్నారు. ఒకప్పుడు ఉమ్మడి జిల్లాకే తలమానికంగా వెలుగొందిన పాత బీట్ బజార్ పాలకుల నిర్లక్ష్యం కారణంగా మురికి కూపంగా మారింది. గ్రేటర్ వరంగల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి దీనికి పూర్వ వైభవం తీసుకురావాలని వ్యాపారులు, స్థానికులు కోరుతున్నారు.

–వరంగల్ వాయిస్, వరంగల్

వివరములు2లో..

## నష్ట వివరాలను వెంటనే సమర్పించండి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



2లో..



2లో..

## నేత కార్మికుల అభివృద్ధికి పెద్దపీట వేయాలి

అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజగోపాల్

సీఎం రేవంత్, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

## రేవంత్ చూపు 'వకుళాభరణం'వైపు

- ఆయన సేవలు వినియోగించుకునేలా ఆలోచనలు
- ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించేందుకు చర్యలు



2లో..

# రేవంత్ చూపు 'వకుళాభరణం'వైపు

- **ఆయన సేవలు వినియోగించుకునేలా ఆలోచనలు**
- **ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించేందుకు చర్యలు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో అత్యంత పరిణతి కలిగిన పరిపాలకుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోంది. శక్తుల పునరేకీకరణ దిశగా నూతన ఒరవడిని, మంచి సంప్రదాయాన్ని ఆయన కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహణలో విధాన నిర్ణయాలు ప్రత్యేకంగా అమలు చేస్తున్నారు. అన్ని సమస్యలను తాను ఒక్కడే అనేది కాకుండా, సమాలోచనలు, సమష్టి నిర్ణయాలతో రేవంత్ ప్రభుత్వం కొనసాగుతోంది. అదే కాంగ్రెస్ పార్టీ విధానం. ఈ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం మోతాదు కాస్త ఎక్కువే, ఇది నిర్వివాదం. గతంలో ఆయనకు మంత్రిగా కూడా అనుభవం లేదని వ్యాఖ్యలు చేసిన వారికి దీటుగా పాలన సాగిస్తున్నారు. అధికార వికేంద్రీకరణను సామాజిక న్యాయ దృక్పథం, ప్రజాస్వామ్యయుతం దిశగా ముందుకు వెళుతున్నారు. పాలనను అత్యంత దక్షతతో నిర్వహిస్తున్నారు. ప్రశంసలను అందుకుంటున్నారు. ఇది సీఎం రేవంత్ ప్రభుత్వ మనుగడకు శుభసూచకం.

బలహీన వర్గాలు, రైతులు వారి సమస్యలు, రాజకీయ అనివార్యతలు మున్నగునవి అత్యంత గంభీరంగా ఉంటాయి. వాటిని నిజాయితీగా పరిష్కరించాలి. ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ ఆయా వర్గాలలో, ఆయా అంశాలలో పట్టు, పలుకుబడితో పాటు, నిబద్ధత, విషయ పరిజ్ఞానం కలిగిన ప్రతినిధులను ప్రభుత్వంలో చేర్చుకుంటున్నారు. సంబంధిత బాధ్యతలను అప్పగిస్తున్నారు. ఆ కోవలోనే తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం, సియాసత్ ఉర్దూ పత్రికా అధినేత అమీర్ అలీ ఖాన్, తీన్మార్ మల్లన్న లాంటి ప్రముఖులకు ఎమ్మెల్సీ లాంటి అవకాశాలు ఇచ్చారు. డాక్టర్ కె.కేశవ రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ రెడ్డి, అలేఖ్య పుంజాల, ఆకునూరి మురళి లాంటి పలువురు ప్రముఖులను ఇప్పటికే ప్రభుత్వంలో సమున్నత పదవులతో గౌరవించారు. కడియం శ్రీహరి లాంటి సీనియర్ రాజకీయ నేతకు పార్టీ తీర్థం ఇచ్చి ఆయన కుమార్తె కడియం కావ్యకు వరంగల్ ఎంపీగా అవకాశం కల్పించారు.

కాగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పదేళ్ళ సుదీర్ఘ విరామం అనంతరం అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టించి పనిచేసిన కార్యకర్తలకు సముచితంగా నామినేటెడ్ పదవులలో నియమించాలి. పార్టీ హై కమాండ్ కూడా రేవంత్ ప్రభుత్వానికి అదే సూచించినట్లు తెలుస్తోంది. గత పాలకులు నియమించిన వారికి తిరిగి అవకాశం ఇవ్వకూడదన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఈ నేపథ్యంలోనే వకుళాభరణం కమిషనర్ గా వ్యవహరించిన బీసీ కమిషన్ పాలక మండలి గడువును పొడగించలేదు. కాగా, రాజకీయ కోణంలో కాకుండా అనివార్యతల నేపథ్యంగా వకుళాభరణం కృష్ణ మోహన్ రావు సేవలను తప్పకుండ వినియోగించుకోవాలని సీఎం రేవంత్ సమాలోచనలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దిశగా పరిశీలించినపుడు నిబద్ధత కలిగిన బీసీల ప్రతినిధిగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావుకు ఆయా వర్గాల ప్రజల్లో మంచి ఫాలోయింగ్ ఉంది. బీసీ కమిషన్ లో సుదీర్ఘ కాలం సభ్యుడిగా, చైర్మన్ గా ఆయన అందించిన సేవలు అనిర్వచనీయం. ఆగష్టు 31, 2024 న బీసీ కమిషన్ చైర్మన్ గా ఆయన పదవీ కాలం ముగిసింది. అయినప్పటికీ సమర్థత కలిగిన అధికారి కావడంతో ఆయన సేవలను ఎలా ఉపయోగించుకోవాలి అనే చర్చ అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఆయనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంతోపాటు గుర్తింపు కలిగిన శాఖను అప్పగించడం ద్వారా సముచిత స్థానం కల్పించాలన్న దిశగా సీఎం సీరియస్ గా ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.



# గణపతి మండపాల్లో నాయిని నీలిమ ప్రత్యేక పూజలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలో ఎంతో కన్నుల పండుగగా, భక్తి శ్రద్దలతో సాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ధర్మపత్ని నాయిని నీలిమా రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పలు గణపతి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 30వ డివిజన్ బాలసముద్రం కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం ఆధ్వర్యంలో 5వ డివిజన్ విగ్నేశ్వర యూత్ గజానన మండలి పశ్చిమ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కోడిపాక గణేష్ ఆధ్వర్యంలో ( కొత్తూరు జెండా, సుభాష్ నగర్ ) 29వ డివిజన్ రామన్నపేట గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో ( 51వ సంవత్సరం సందర్భంగా ) వినాయక మండపాలలో పాల్గొని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ప్రజలతో మమేకమవుతూ వడ్డించారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షురాలు స్రవంతి, ఆయా డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నష్ట వివరాలను
# వెంటనే సమర్పించండి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులను భారీ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు రూ.3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికుల అభివృద్ధికి పెద్దపీట వేయాలి

- **అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజగోపాల్**
- **సీఎం రేవంత్, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికుల సంక్షేమానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని, మునుముందు ప్రభుత్వం నేత కార్మికుల అభివృద్ధి కోసం పెద్దపీట వేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నేత కార్మికుల రుణమాఫీ, నేత కార్మికుల త్రిఫ్ట్ సహాయ చెక్కుల పంపిణీ, హ్యాండ్లూమ్ టెక్నాలజీ క్యాంపస్ కు శ్రీకారం చుట్టిన శుభ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత ప్యాకేజీ యూనిట్ ఆవరణలో బుధవారం చేనేత కార్మికులు సంబరాలు చేపట్టారు. అందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు జై మార్కండేయ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పద్మశాలి కులస్తులను, చేనేత రంగాన్ని చిన్న చూపు చూసి ఇన్నేళ్లు పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి సర్కార్ పద్మశాలీల అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను కళాకారులుగా గుర్తించి ప్రత్యేక నిధులతో పింఛన్ మంజూరు చేయాలని, మరిన్ని సంక్షేమ పథకాలతో చేనేత రంగాన్ని ఆదుకోవాలన్నారు. కార్మికులు అతి తక్కువ కూలికి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, చాలీచాలని డబ్బులతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని కార్మికుల పక్షపాతిగా ప్రభుత్వం ఆలోచన చేసి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. అనంతరం జిల్లా కమిటీని చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు పోరండ్ల రమేష్, వెంగళ వేణుగోపాల్, తుమ్మ శోభన్ బాబు, నల్ల సత్యం, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, కోశాధికారి సంతోష్ రాజ్, వెంగళ బాలకృష్ణ, కేడీసీసీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్, కమలాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు బొప్ప శివశంకర్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు దాసి శంకరయ్య, చేనేత సంఘం మేనేజర్ సామల దామోదర్, మెండు రమేష్, ఆడేపు విజయ, పులికంటి ప్రభాకర్, చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్, కోట పున్నం చందర్, గంగుల రాజేందర్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



## గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది వరంగల్ రైల్వే స్టేషన్ లో తనిఖీలు చేస్తుండగా ప్లాట్ ఫామ్ నెంబర్ 2 పై నలుగురు వ్యక్తులు రెండు షోల్డర్ బ్యాగులతో అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో పోలీసులుపంచుల సమక్షంలో ఆ వ్యక్తులను విచారించగా తమ పేర్లు సోహైల్ షకీర్ ఇనామ్‌దార్, అఫ్తాబ్ సమీర్ షేక్, సాకిబ్ జిలానీ షేక్, అభిషేక్ తిక్కయ్య రెడ్డి లుగా తెలిపారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా అందులో (భువనేశ్వర్ నుంచి మన్మాడు కు అక్రమంగా రవాణా చేస్తున్న) రూ. 4,35,625 విలువ గల 17.425 కేజీల ఎండు గంజాయి దొరికింది. ఆర్పీఎఫ్ ఎస్సై జి.వెంకటేశ్వర్లు ఒప్పుకోలు,స్వాధీన పంచనామా ద్వారా వాటిని స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జీఆర్పీ పి.సురేందర్ ఇన్‌స్పెక్టర్ వరంగల్ కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు

## ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారత దేశ అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్ అబ్బనికుంట 150వ బూత్ ల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని దేశ ప్రజలు గమనిస్తున్నారని, అందుకే పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి క్రాంతి, మార్గం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 54వ డివిజన్‌లో అన్నదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక హనుమాన్ నగర్ డబ్బాలు ఏరియాలోని 54వ డివిజన్ మహా కాల్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మహాకాల్ గణేష్ కమిటీ డివిజన్ భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంత చేశారు. అలాగే లడ్డు వేలం పాట కూడా నిర్వహించారు.

## బాధితుడికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్‌బీ వరంగల్ :** నగరంలోని 37 డివిజన్ లో వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడి నలిగంటి నర్సింగ్గం బండి స్కిడ్ అయి కాలు ప్యాక్చర్ అవడంతో ఆయన్ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఎస్సీ మోర్చా ప్రభారి బన్న ప్రభాకర్, అధ్యక్షుడు పోలేపాక మార్టిన్ లూథర్, ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, ఉసిల్ల దయాకర్, డివిజన్ అధ్యక్షుడు అంకాల జనార్ధన్, మేకల రాజు, కంజరల విజయ్ పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న సందర్భంలో మొదటి రోజు తొర్రూరు మండలంలో సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామాల్లో గల తమ్మెర వెంకటరామ నరసయ్య స్థూపానికి, తెలంగాణ అమరవీరుల స్తూపాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.విజయ సారధి పాల్గొన్నారు. అమ్మాపురంలో గల స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ఊరేగింపు నిర్వహించారు. కామ్రేడ్ విజయ సారథి మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు, నైజాం సైన్యానికి వ్యతిరేకంగా పోరాడి, కోట్లాదిమంది ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన యోధులే తెలంగాణ సాయుధ పోరాట యోధులు అని తెలిపారు. రాచరిక వ్యతిరేక పోరాటాన్ని, హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించే మత చాంధస వాదుల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. తెలంగాణ చరిత్రలోనూ, పోరాటం తోను సంబంధం లేని మతోన్మాద శక్తులు ఇవ్వాల తెలంగాణ చరిత్రకు మతం రంగును పులుముతున్నాయి. ప్రజలకు, ప్రజాపీడకులైన దొరలు, దేశ్ ముఖ్ లకు మధ్య జరిగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ మతంరంగు అంటుగడుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట వాస్తవిక గాధ నేటి యువతరానికి తెలియాల్సి ఉంది. ఆనాటి రైతుల పంటలను, భూస్వాములు బలవంతంగా లాక్కుంటున్న పరిస్థితులలో, దొరల దౌర్జన్యాలను ఎదిరించిన కామ్రేడ్ ఐలమ్మ లాంటి వీర వనితలకు, గుత్ప సంఘం వెన్నుదన్నుగా నిలిచింది. ఉద్యమంపై నీచంగా దాడులు చేస్తూ, అరాచకాలకు పాల్పడిన భూస్వాములపై, సామాన్య ప్రజలు తిరగబడ్డారు. సాంప్రదాయ ఆయుధాలతో భూస్వాములను ఎదుర్కోలేమని భావించిన కమ్యూనిస్టు పార్టీ, 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది. తదనంతరం కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఆనాటి పోరాటయోధుల స్ఫూర్తితోనే, మేము ఇంకా ముందుకు నడుస్తామన్నారు. ఆనాటి యోధుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. హరిపిరాల గ్రామంలో కామ్రేడ్ వల్లపు కొమరెల్లి స్థూపానికి, వెంకటాపురంలోని మొగుళ్ల మల్లయ్య స్తూపానికి, తొర్రూరులోని మన్నూరు వెంకటయ్య స్తూపాలకు పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమా భిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్, డీహెచ్ పీఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి బూరుగు యాదగిరి, గ్రామ మాజీ సర్పంచులు గూడెల్లి ఎల్లయ్య, మామిళ్లపల్లి రమేష్, కోటగిరి ఏకాంతం, జనగాం శ్రీనివాస్, పంజాల పాపయ్య, పబ్బోజు బ్రహ్మచారి తదితరుల పాల్గొన్నారు.

## వరద బాధితులకు నేతల సహకారం



**వరంగల్ వాయిస్, బయ్యారం :** బయ్యారం మండలంలో భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధితులకు సీపీఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. రూరల్ డెవలప్ మెంట్ సోషల్ సర్వీసెస్ (ఆర్ డీఎస్ఎస్ ), రైతు స్వరాజ్య వేదిక (ఆర్ఎస్ వీ) సహకారంతో బుధవారం కొత్తపేట, సత్యనారాయణపురం, బయ్యారం, గౌరారం, కోడిపుంజుల తండాలలో ఇండ్లు కూలిపోయిన 12 కుటుంబాల బాధితులను పరామర్శించి కుటుంబానికి 10కేజీల బియ్యం, కేజీ పప్పు, కేజీ వంటనూనె, కేజీ ఉల్లిగడ్డలు, చింతపండు, చద్దర్లు, చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో (సీపీఐ ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మాజీ ప్యాక్స్ చైర్మెన్ రామగిరి భిక్షం, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, పార్టీ మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, నాయకులు నేతకాని రాకేశ్, కొదుమూరి నాగేశ్వరరావు, కోనూరి యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. నిరుపేద విద్యార్థిని చదువుకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు. చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన ఇట్టబోయిన రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తన కూతురు అమూల్య కాలేజి ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారబోయిన ఎల్లయ్య, బుచ్చి రాములు, కాంగ్రెస్ నాయకులు పులికాసి రాజయ్య, జక్కుల వీరయ్య, కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీమా పాలసీలతో కుటుంబానికి రక్షణ

### ఎల్ఐసీ పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ విశ్వనాథన్



**వరంగల్ వాయిస్, పరకాల :** భారతీయ జీవిత బీమా సంస్థ అందిస్తున్న బీమా పాలసీలతో కుటుంబానికి రక్షణ ఉంటుందని పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ విశ్వనాథన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ వీకేకే ఫంక్షన్ హాల్ లో బుధవారం మండల స్థాయి ఏజెంట్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్ఐసీ ప్రవేశపెట్టిన జీవన్ లాబ్, జీవన్ ఆనంద్, జీవన్ ఉమాంగ్, జీవన్ ఉత్సవ్ లాంటి మరెన్నో పాలసీలు ఈనెల 31తో గడువు ముగుస్తున్నాయని, వచ్చే నెలలో సరికొత్త పాలసీలు రాబోతున్నాయని అన్నారు. పాలసీదారులకు అనుకూలంగా ఉన్న పాలసీలను ఏజెంట్లు పాలసీదారులకు తెలియజేసి విక్రయించాలని సూచించారు. ఎల్ఐసీలో గణనీయ మార్పులు చోటు చేసుకుంటున్నాయని, పేపర్ లెస్ వర్క్ లో భాగంగా ఆనంద పోర్టల్ లో పాలసీలు చేయాలని, కాలానికి అనుగుణంగా ఏజెంట్లు మార్పులు చెందాలని సూచించారు. ప్రతి ఒక్కరికి బీమా పాలసీ అందజేసి కుటుంబాలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ మిత్ర, డెవలప్ మెంట్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏజెంట్లు బాల్నే తిలక్ బాబు, దూదిపాల బుచ్చిరెడ్డి, వేముల కుమారస్వామి, అయిలి శ్రీనివాస్, అక్కపల్లి రాజు, దుబాసి రవి, బలభద్ర హైమావతి, గట్టు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట సర్వ హక్కులు సీపీఐకే

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సీపీఐకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలు బుధవారం వరంగల్ సమీపంలోని బొల్లికుంట సీపీఐ కాలనీ అంబేద్కర్ నగర్ లో ఘనంగా ప్రారంభయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సీపీఐ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శితక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర మహా సభ ఏర్పడి వీరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బీజేపీ దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాఖాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బీజేపీ ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె బాష్ మియా, జిల్లా నాయకులు గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, దామెర కృష్ణ, ఓర్సు రాజు, ఎండీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుతో బీసీలకు న్యాయం

## వెంటనే కులగణన ప్రారంభించాలి

## వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ కులగణనపై రోడ్ మ్యాప్ ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని కోరారు. హైకోర్టులో సుదీర్ఘ వాదన తర్వాత బీసీల పక్షాన న్యాయం, ధర్మం ఉందని గ్రహించి కులగణన నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంపై వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కులగణన చేపట్టాలని న్యాయ పోరాటం చేశామన్నారు. హైకోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం కలిగిందన్నారు. బీసీ సంక్షేమ సంఘం తరఫున వాదించిన హైకోర్ట్ అడ్వకేట్లకు ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పద్మశాలీలు ఉన్నత స్థాయికి ఎదగాలి

## విద్యుత్ డీఈఈ గడ్డం గణేష్



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** పద్మశాలి కులస్తులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని స్టేషన్ ఘనపూర్ ట్రాన్స్ కో డీఈఈ గడ్డం గణేష్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ డీఈఈ కార్యాలయంలో పద్మశాలి సంఘ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన గడ్డం గణేష్ ను పూల బొకేతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ చేనేత ఐక్యవేదిక ఇంచార్జి, చిల్పూర్ మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ నేత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పద్మశాలి సామాజిక కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి, అంకితభావం, క్రమశిక్షణతో ఉద్యోగం సాధించిన గణేష్ ను పద్మశాలి యువత స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మామిడాల వెంకటేశ్వర్లు, చిల్పూర్ మండల ఉపాధ్యక్షుడు బండారి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షుడు పేరాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను అధికారంగా నిర్వహించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 17న అధికారికంగా కార్యక్రమం జరుపుకుంటారని, కానీ తెలంగాణ ప్రాంతంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీ నిధులను విడుదల చేయడంలో కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం వహించి తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. వరంగల్ మహానగరంలో పరిశ్రమలు లేక, ఉపాధి లేక ఉన్నత విద్య చదివిఇతర దేశాలకు,ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహానగరం విస్తరిస్తున్న సందర్భంగా పేదలు ఇళ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ భూ పోరాటానికి పిలుపునిస్తే వేలాదిమంది గుడిసెలు వేసుకుని ఇళ్ల స్థలాల కోసం పక్కా ఇండ్ల కోసం రెండు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, మునగాల భిక్షపతి, లక్ష్మి, పద్మ, బొట్టు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా శివకుమార్



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల రాజేశ్వరీ-సంపత్ ల కుమారుడు పాడుగుల శివకుమార్ మండలంలోని ఇస్సిపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో 10వ తరగతి వరకు చదివిన తర్వాత ఇంటర్మీడియట్ చదువులకు మరిపెడలోని గురుకులంలో చదివి వృత్తిరీత్యా వ్యాయామ ఉపాధ్యాయుడిగా తన విధులు నిర్వహిస్తున్నాడు. 2012 నుంచి ఖోఖో ఆటలో అత్యున్నత ప్రదర్శన కనబరుస్తూ ఎన్నోసార్లు వరంగల్ జిల్లా టీం నుంచి ఆడి తనదైన రీతిలో గుర్తింపుగా పేరు తెచ్చుకొన్నాడు. తెలంగాణ టీం నుంచి పలుమార్లు క్రీడాకారుడిగా, కోచ్ గా గుర్తింపు పొందాడు. 2024-25 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకులుగా తాను పని చేసే పాఠశాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. హైదరాబాద్ లో ఖోఖో బాలుర జట్టుకు హెడ్ కోచ్ గా నియమితులయ్యాడు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నన్ను ప్రోత్సహించిన మేనమామ గుత్తికొండ బాలకృష్ణ, కోచ్ లు సురేష్, సదానందం, విజేందర్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.

# బాలికల సామాజిక భద్రతపై సదస్సు



**వరంగల్ వాయిస్, నర్మెట :** జనగామ జిల్లా నర్మెట మండల కేంద్రంలో వివిధ పాఠశాలలో బుధవారం బాలికల సురక్షితమైన, సామాజిక భద్రత పట్ల అవగాహన సదస్సులు నిర్వహించారు. బాలికల విద్య ప్రాముఖ్యత, ఆహారపు అలవాటు గురించి, మహిళలు ఆపద ఉన్న సమయంలో, హింస గురైన సందర్భంలో మహిళా హెల్ప్ లైన్ 181కి కాల్ చేయాలని వివరించారు. బాలికల అక్రమ రవాణా, చైల్డ్ మ్యారేజ్ గురించి 1098 కాల్ చేయాలని చెప్పడం జరిగింది. ఎదుగుతున్న బాలికలు మంచి న్యూట్రిషన్ ఫుడ్ ను, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. సఖి కేంద్రం అందిస్తున్న 5 రకాల సేవలు గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో శారద (డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్), రేణుక (సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్), పవిత్ర (జెండర్ స్పెషలిస్ట్), హేమలత (జెండర్ స్పెషలిస్ట్) తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు గట్ల కనపర్తి శివారులో బుధవారం ఉదయం ఒక టాటా ఏసీ ట్రాలీ వాహనంలో రేషన్ బియ్యం అన్లోడింగ్ కు సిద్ధంగా ఉండగా పోలీసు సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. తమ రాకను గమనించిన ఒక వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకొని విచారించగా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన ఎండీ తాజుద్దీన్ గుర్తించారు. వివిధ గ్రామాలలో ప్రజల వద్ద నుంచి రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుక్కొని ఎక్కువ ధరకు అమ్మాలని ఉద్దేశంతో వెంకటేశ్వర బెన్ని రైస్ మిల్ వద్దకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే పంచనామా జరిపి నేరస్తున్ని, ట్రాలీని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

# రంగనాథ దేవాలయం అభివృద్ధికి విరాళం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని అతి పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో బుధవారం కాశిబుగ్గకు చెందిన గడ్డం సదానందం రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం లక్ష ఒక్క రూపాయి అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి సుల్తానా సమ్మక్క, ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, కూరపాటి రోజా, గడ్డం భాస్కర్, దూడం రాజనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు పద్మశాలి సేవా సంఘంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** గణపతి నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా ఉర్సు పద్మశాలి సేవా సంఘంలో నాయకులు కనుకుంట్ల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. అన్నదాన నిర్వాహకులు కనుకుంట్ల స్వరూప-రవిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల రవి, వంగరి రాజయ్య, గూడూరు మధు, వంగరి సురేష్, మరుపల్ల గౌతమ్, మరుపల్ల దీక్షిత్, మడుత రాము, బిట్ల మహేష్, గుడిమెళ్ల అన్వేష్, బిట్ల అక్షయ్, కనుకుంట్ల శివ సాయి ఉన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెల్లవారుఝామున మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఇల్లందు రోడ్డు, రైల్వే స్టేషన్, కురవి గేటు, సలార్ తండా ఏరియాలలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, ఏసీ ఎన్ ఫోర్స్ మెంట్ వరంగల్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మహబూబాబాద్ సిబ్బంది సంయుక్తంగా రూట్ వాచ్ , వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి నుంచి నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి సారాయి తయారీకి కావలసిన నల్లబెల్లం, పటిక తన కారులో రవాణా చేస్తున్నటువంటి ఆలేరు గ్రామానికి చెందిన గుగులోతు సైదులు, ట్రైన్ ద్వారా బెల్లం తీసుకువచ్చి కురవి మండలంలోని ఇస్లావత్ తండాకు బైక్ ద్వారా రవాణా చేస్తున్నఇస్లావత్ నవీన్ లను అదుపు లోకి తీసుకొని కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ దాడుల్లో అధికారుల సీహెచ్. నీరజ ఎక్సైజ్ సీఐ డీటీఎఫ్ మహబూబాబాద్, చిరంజీవి ఎక్సైజ్ సీఐ, స్టేషన్ అశోక్ కుమార్ ఎక్సైజ్ ఎస్ఐ స్టేషన్ మహబూబాబాద్, చంద్రశేఖర్ ఎక్సైజ్ ఎస్సై ఏసీ ఎన్ ఫోర్స్ మెంట్ వరంగల్, కిరీటి ఎక్సైజ్ ఎస్సై డీటీఎఫ్ మహబూబాబాద్, సిబ్బంది వెంకన్న, సుమన్ , నర్సింహారావు, ప్రభాకర్, రాజు పాల్గొన్నారు. ఈ దాడుల్లో ఆలేరు గ్రామానికి చెందిన గుగులోతు సైదులు, ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ నవీన్ వద్ద లభించిన 450 కేజీల బెల్లం, 41 లీటర్ల సారాయిని, 150 కేజీలక పటికను సీజ్ చేశారు. అలాగే నిందితుల నుంచి కారు, రెండు బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా సారాయి తయారుచేసిన, అమ్మినా, సారాయి తయారీకి బెల్లం, పటిక సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు

## మడికొండ సాంఘిక సంక్షేమ పాఠశాలలో 12న స్పాట్ అడ్మిషన్లు

**వరంగల్ వాయిస్, మడికొండ :** వరంగల్ రీజియన్ పరిధిలో (హనుమకొండ, వరంగల్, ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలో) ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల/ కళాశాలలలో 5 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు మిగిలిన సీట్లను భర్తీ చేయుటకు గాను, (బాలురు, బాలికలకు) ఈనెల 12 వ తేదీన మడికొండ బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో "స్పాట్ అడ్మిషన్స్" నిర్వహించబడునని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఆసక్తిగల తల్లిదండ్రులు ఉదయం. 10 గంటలకు చేరుకోవాలని, కులం, ఆదాయం, నివాసం, ఆధార్, స్టడీ సర్టిఫికెట్ తీసుకొని రాగలరని తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అప్లికేషన్లు స్వీకరించబడునన్నారు. ఆ తర్వాత స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని, ఎంట్రెన్స్ రాసిన హాల్ టికెట్ వెంట తెచ్చుకున్న వారికి, ఆర్ఫాన్ అయినచో తల్లి/తండ్రి మరణ ధృవీకరణ పత్రాన్ని జతపరిచిన వారికి, నియోజకవర్గానికి చెందిన వారికి, ఎస్సీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ నిర్దేశించిన నియమ నిబంధన మేరకు ఖాళీలు నింపబడునన్నారు. మడికొండ బాలికల ప్రిన్సిపల్, డీసీఓ దాసరి ఉమామహేశ్వరి, అలాగే వర్ధన్నపేట, మడికొండ బాలుర పాఠశాల ప్రిన్సిపల్ బి కుమార్ స్వామి మరిన్ని వివరాలకు 9949892426, 7680906134 గల నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని తెలియజేశారు.

## బీజేవైఎం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎండీ గాలిఫ్



**వరంగల్ వాయిస్, రేగొండ :** బీజేవైఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎండీ గాలిఫ్ నియమించినట్టుగా బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి తెలిపారు. తనమీద నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకులు భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, చందుపట్ల సత్యపాల్ రెడ్డి, చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేన్నంపల్లి పాపన్న, నాగపురి రాజమౌళి గౌడ్, చదువు రామచంద్రా రెడ్డి, కన్నం యుగదీశ్వర్, పార్లమెంటరీ కో-కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, జిల్లా నాయకులు దొంగల రాజేందర్, రాష్ట్ర నాయకులు బట్టు రవి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొలసాని తిరుపతిరావు, రేగొండ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి, గోరి కొత్తపల్లి మండల అధ్యక్షుడు సురుగురి రాజేందర్ రెడ్డి, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని రేపాక గ్రామానికి చెందిన పొన్నగంటి సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి రేపాక అంబేద్కర్ యూత్ సభ్యులు రూ. 3000 ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అందరి సహాయం కోసం ఎదురుచూస్తుందని, ప్రతి ఒక్కరూ తోచినంత సహాయం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్ లు, మండల పరిషత్ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన, జరగవలసిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలతో చర్చించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్ల విధులు భాద్యతలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గత సమావేశాలలో తీసుకున్న నిర్ణయాల అమలులో అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే మండి పడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజల అవసరాల కోసం తీసుకొనే నిర్ణయాలను సామాజిక బాధ్యతగా తీసుకొని పని చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 29 విధులలో 17 విధులు గ్రామ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్ లకు ఉన్నాయని, తమ విధులను మరిచి నిర్లక్ష్యం వహిస్తున్న వారి పట్ల తాను కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రజలకు సేవ చేసే బాధ్యత ఉద్యోగుల సామాజిక బాధ్యత అని, ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే పనిచేసిన సంతృప్తి ఉంటుందని సూచించారు. ప్రజా పాలన నుంచి వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజల్లో ఏమైనా సందేహాలు ఉంటే సత్వరమే పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ప్రజలకు సేవ చేసే అసలైన అవకాశం అధికారులు ఉంటుందని, అధికారులు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి సంతృప్తి పొందాలన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తాను కృషి చేస్తానని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి అభివృద్ధిలో తనకు సహకరించాలని కోరారు.

# కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్లను క్రమబద్ధీకరించాలి




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం)లో గత అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్స్ (స్టాఫ్ నర్స్) లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎం.నరసింహ డిమాండ్ చేశారు. నేడు హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షురాలు కొట్టల నిశాంతిని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం. నరసింహ మాట్లాడుతూ ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుకునే సందర్భంలోనే వీరికి రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ ఆధారితంగా సెలక్షన్ చేయటం జరిగిందని, కరోనా లాంటి పరిస్థితుల్లో సైతం పేద ప్రజలకు అండదండగా ఉండి వారి సేవలను అందించి వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన నర్సింగ్ ఆఫీసర్స్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంట్రాక్టు చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వాలని ఉన్నప్పటికీ వీరికి అతి తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని తెలిపారు. చట్ట ప్రకారం వీరికి జీతం నెలకు రూ. 36750/- ఇవ్వాల్సి ఉండగా కేవలం రూపాయలు రూ.29,900/- మాత్రమే చెల్లిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని వారు విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికీ 10 నెలలు అవుతుందని, కాబట్టి నర్సింగ్ ఆఫీసర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎన్ బాలసుబ్రమణ్యం, రాష్ట్ర నర్సింగ్ ఆఫీసర్స్ రాష్ట్ర ప్రెసిడెంట్ కొట్టల నీశ్రాంతిని, రాష్ట్ర నర్సింగ్ ఆఫీసర్స్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీత, రాష్ట్ర నాయకులు జలీల్హా, డి.సంధ్య, టి.శ్వేత, స్రవంతి, కె.కవిత, జి.స్రవంతి, సుజాత, సంగీత, డి.జ్యోతి, సావిత్రిపాల్గొన్నారు.

## ఎవరూ అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మల్యాల గ్రామంలో, చొక్ల తండా, మిగ్య తండా, తండాలను శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ విస్తృతంగా పర్యటించారు. భారీ వర్షాల వల్ల వరద ప్రవాహానికి కొట్టుకపోయిన రైతుల పొలాలను, ఇళ్లను, తెగిపోయినటువంటి చెరువు కట్టలను, వాగులను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోనులో మాట్లాడుతూ తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. మల్యాల ఉమ్మడి గ్రామపంచాయతీలో, తండాలలో అధికంగా వర్షాల వల్ల వర్గ ప్రవాహానికి భారీగా ఇల్లు కూలిపోయి నిరుపేద కుటుంబాలు రోడ్డున పడ్డాయని తక్షణమే వారిని ఆదుకోవాలన్నారు. ఈ భారీ వర్షాలతో ఇల్లు కూలిపోయిన ప్రజలకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన మంజూరు చేయించి, వారికి ఐదు లక్షలతో కట్టిస్తామని భరోసానిచ్చారు. అదేవిధంగా గ్రామ సెక్రటరీలతో మాట్లాడుతూ గ్రామంలో భారీగా నష్టపోయినటువంటి పొలానికి ఎకరానికి రూ.5000 చొప్పున ఇస్తామన్నారు. అదే విధంగా ఆస్తి నష్టం జరిగిన వారికి ఇందిరమ్మ ఇల్లులను మంజూరు చేస్తామన్నారు. గొర్లు గానీ చనిపోతే రూ.5000లను అలాగే బర్లు ఆవులు చనిపోతే రూ. 50వేలను, ఇసుక దిబ్బలతో పూర్తిగా నష్టపోయిన రైతుకు అధిక మొత్తంలో ఆదుకుంటామన్నారు. ఎవరూ అధైర్యపడొద్దని, అందరికీ అండగా ఉంటానని, నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున తక్షణమే నష్టపరిహారాన్ని చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, వివిధ తండాల గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** ధరణిని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామ రైతులు కన్నె రవీందర్, గుర్రాల సాంబయ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే వడ్లకొండ గ్రామ శివారులో రైతు కన్నె రవీందర్ తండ్రి కొమురయ్యకు సర్వేనెంబర్ 156/1/1లో 12 గుంటలు, సర్వేనెంబర్ 145/A2 లో 12 గుంటలు మొత్తం 24 గంటలు పట్టా భూమి కలదు. అలాగే అదే గ్రామానికి చెందిన గుర్రాల సాంబయ్య తండ్రి వెంకటయ్య కు సర్వేనెంబర్ 82/A, 82/A/1, 85/A/ 2, 86/C సర్వే నెంబర్లలో కలిపి మొత్తం 36 గుంటల పట్టా భూమి కలదు. వీరు ఇద్దరూ రైతుల భూమి ఖాతా నెంబర్ ప్రకారం పాసుబుక్ జారీ చేయబడింది. కానీ పట్టా పాస్ బుక్ నందు భూమి వివరణలో తప్పుగా సీలింగ్ పట్టా అని నమోదయింది. భూమి వివరణలో పట్టా భూమిగా సరి చేయగలరని 2022 నుంచి నేటి వరకు దాదాపు మూడు సంవత్సరాలుగా రెవెన్యూ ఆఫీసు, కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ పలుమార్లు అర్జీలు పెట్టిన సమస్య పరిష్కారం కావడం లేదు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలు మాకు శాపాలుగా మారాయి. ప్రభుత్వం మారితే నా సమస్య పరిష్కార అవుతుందని ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించుకున్నామని, ఇప్పటికైన సీఎం రేవంత్ రెడ్డి ధరణిని రద్దుచేసి మా సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నూతన రెవెన్యూ చట్టం రైతులకు ఉపయోగకరంగా ఉండాలి

## రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు



**వరంగల్ వాయిస్, పరకాల :** కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూములపై అనుభవిస్తున్న రైతుల భూములు హక్కులు లేక ఇబ్బంది పడుతున్నారని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) గణేష్ కు తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పరికెల కిషన్ రావు మెమోరండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వ్యవసాయ భూములపై హక్కు పత్రాలు లేక ప్రభుత్వం నుంచి అందే సహాయాన్ని అందక అనేకమైన ఇబ్బందులు పడుతూ తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ఆఫీసుల చుట్టూ అనేకమంది రైతులు తిరగలేక ఇబ్బందికి గురవుతున్నారు. రికార్డుల్లో మార్పిడి చేయాలంటే చేయలేని పరిస్థితిలో అధికారులు ఉండడం వలన రైతుల ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఈ మధ్యకాలంలో కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావాలని భావిస్తూ 19పేజీలతో ఒక డాక్యుమెంట్ ను ప్రజల సలహా సూచనల కోసం విడుదల చేశారు. ఈ డాక్యుమెంటు మొత్తాన్ని పరిశీలించి మా తెలంగాణ రైతు సంఘం కమిటీ తరపున రైతులు సేద్యం చేస్తున్న భూములపై ఇబ్బందులు లేకుండా చూడాలని ధరణి పోర్టల్ ను సవరణ చేయాలి, సాదా బైనామ అమలు చేయాలి, ప్రతి గ్రామానికి రెవిన్యూ ఉద్యోగిని నియమించాలి, రికార్డును భద్రత పరుస్తూ ప్రతి సంవత్సరం జమాబంది చేయాలి, రాష్ట్రవ్యాప్తంగా సర్వే నెంబర్ యూనిటీగా తీసుకొని భూములు సర్వే చేయాలి, రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ చేసుకునే ముందే ఏమైనా లోపాలు ఉంటే రూపాయలు కట్ కాకముందే కంప్యూటర్ లో దీనిని అభ్యంతరాన్ని చూపించాలి. రైతుల బ్యాంకర్ల వద్ద రుణం పొందినప్పుడు బ్యాంకు వారు 1బి మాత్రమే పరిణోగంలోకి తీసుకోవాలి పాస్ పుస్తకం తీసుకోకూడదు. పహణిలో ఖాస్తూ కాలం ఉండాలని, రైతులకు ఉపయోగపడే విధంగా చట్టాలు రూపొందించి రైతు ప్రభుత్వం అనే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్వేవ్ ఇన్ఫోటెక్ సాఫ్ట్వేర్ కంపెనీ ఉదారత

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**వరంగల్ వాయిస్, ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో వరద ఉధృతికి నిరాశ్రయులుగా మిగిలిన లోతట్టు ప్రాంతాలు అగ్రహారం, దంసాలపురం, దానవాయి గూడెం, జలగం నగర్, నాయుడుపేటలలో వరద బాధిత వేయి కుటుంబాలకు టెక్వేవ్ ఇన్ఫోటెక్ సాఫ్ట్ వేర్ సంస్థ చైర్మన్ అండ్ ప్రెసిడెంట్ గుమ్మడపు దామోదరరావు, డైరెక్టర్ రమేష్ రావు, అడ్మిన్ మేనేజర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రమేష్, సాయి నీరజ, మౌనిక్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, అనిల్, నరసింహారావు, అనూష, శ్రావణి, నవీన్, శివ, సాయి, మహేష్, సాయి కుమార్, రాజేష్, దుర్గా, ప్రసాద్, నవీన్, శ్రీను, సాయి, రాంబాబు, సాయి, గోపి కృష్ణ, కౌశిక్, యాసిన్ పాషా, సత్యనారాయణ, వెంకట్ సాయి కుమార్, మణికంఠ రాజ, వినయ్, బ్రహ్మయ్య, ఉదయ్, వినోద్ కుమార్, పవన్, సాయి కుమార్ పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర భజరంగ్ దళ్ కన్వీనర్ శ్రీరాములు



**వరంగల్ వాయిస్, పరకాల :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర భజరంగ్ దళ్ కన్వీనర్ శివ రాములు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి చంద్రబాబు, వీవీఆర్ కాంప్లెక్స్ పరకాలలోని వినాయకుని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడుదేశ ప్రపంచ వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ చక్కగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని అన్నారు. ప్రజలందరూ కుల, మత వర్గ బేధం లేకుండా ఆధ్యాత్మికంగా కలిసి సంఘటితంగా ఉండాలని, మనమందరం దేశం, ధర్మం కోసం పనిచేస్తూ సంస్కృతులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో హిందూ సమాజం ఏకీకృతం కావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గండ్ర శ్రీనివాస్ రెడ్డి, కందుకూరి గిరి ప్రసాద్, సునీల్, మహేష్, రమేష్, అఖిల్, వెంకటేష్, పూజారి హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను పునః పరిశీలించాలి


## జాతీయ మాల మహానాడు ఉపాధ్యక్షుడు మన్నే బాబు రావు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై నిరసనగా ధర్నా బుధవారం హనుమకొండ జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు దావ రవి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ మాల మహానాడు ఉపాధ్యక్షుడు మన్నే బాబు రావు హాజరై మాట్లాడారు. ఆగస్ట్ 1న ఎస్సీ, ఎస్టీ కులాలను వర్గీకరణ చేయుటకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 పరిగణలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణ పై గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, సూచనలను అన్ని రాష్ట్రాలలో మెజారిటీ దళితులు, గిరిజనులు పార్లమెంటు సభ్యులు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘాలు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ, సమాజ్ వాది పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, సమతా సైనిక్ దళ్ వ్యతిరేకిస్తున్నారు. అంతే కాకుండా ఇది పూర్తిగా ఎస్సీ, ఎస్టీలను రాజకీయ అధికారానికి దూరం చేసే ఉద్దేశంతో ఉందన్నారు. అందువల్లనే ఈ తీర్పు పై దేశ వ్యాపితంగా ఆందోళనలు జరుగుతున్నాయని తెలిపారు. కాబట్టి, సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశీలించి ఇట్టి తీర్పును వాపసు తీసుకోవాలని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని గైడ్ లైన్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి ఇట్టి తీర్పు షెడ్యూల్ కులాల అభివృద్ధికి నిరోధకంగా ఉన్నందున ఎస్సీ ఉప కులాల వారీగా వర్గీకరణ చేయుటకు సాధ్యం కాదని గౌరవ రాష్ట్రపతికి పంపాలని కోరారు. ప్రజా మనోభావాలను, అర్థం చేసుకొని ఎస్సీ వర్గీకరణ చేయరాదన్నారు. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని చాలా రివ్యూ పిటిషన్స్ వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి (కాకతీయ యూనివర్సిటీ), రాష్ట్ర మాల నాయకులు బండి అశోక్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దావా రవి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొల్లం రాంకుమార్ యూత్ మాల మహానాడు ఉసిల్ల ఉదయ్, ప్రధాన కార్యదర్శిలు గొర్రె రమేష్ సాదు కుమారస్వామి ,హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పనికెల శ్రీనివాస్, దండ్రి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర నాయకులు సింగార రవి ప్రసాద్, మాల మహానాడు నాయకులు కొరవి అనిల్, మల్లం రాజ్ కుమార్, నరసయ్య, పర్ష రాములు, సిరాసి విక్రం, రామన్న, పోతురాజు ప్రభాకర్, జగపతి, హరీష్, కునమల్ల రవి ,దండు రవి పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

## 108 ప్రసాదాలతో నైవేద్యం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్ లో గణపతి నవరాత్రుల ఉత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదర్శ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్వామివారికి 108 ప్రసాదాలతో నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. అలాగే మహిళలు కుంకుమ పూజ, మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మాజీ శంకర్, ప్రధాన కార్యదర్శి పిట్టల సంతోష్, కమిటీ సభ్యులు రవీందర్, మహిళలు పుష్ప, నిర్మల, రోజా, రాణి, కవిత, రమాదేవి, సంధ్య, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపతికి ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ ఓసీటీ కాలనీలోని క్లాసిక్ రెసిడెన్సీ అపార్ట్ మెంట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం పూజా కార్యక్రమంలో బి.ప్రకాష్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లాసిక్ రెసిడెన్సి అపార్ట్ మెంట్ లోని మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో క్లాసిక్ టవర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, అపార్ట్ మెంట్ వాసులు పాల్గొన్నారు.

# నిమజ్జనోత్సవాలలో డీజేలకు అనుమతి లేదు

## మడికొండ సీఐ పుల్యాల కిషన్



**వరంగల్ వాయిస్, మడికొండ :** గణేష్ నిమజ్జనంలో ఎవరికి డీజే, హైవోల్టేజ్ వాల్యూమ్ స్పీకర్లకు పర్మిషన్లు లేనందున ఎవరు వాటిని పెట్టరాదని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి డీజేలను, లౌడ్ స్పీకర్లను ఉపయోగించినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని మడికొండ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పుల్యాల కిషన్ గణేష్ మండప నిర్వాహకులకు డీజీ ఆపరేటర్లకు తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో చివరి ఘట్టమైన గణేష్ నిమజ్జనం (చెరువులు, వాగులు) దగ్గర అందరూ జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జనాన్ని ముగించాలన్నారు. గణేష్ విగ్రహా నిమజ్జన నిర్వాహకులు వారి కమిటీలోని సభ్యులు మద్యం సేవించి రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు పాటించవలెనని, లేకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునన్నారు. కాబట్టి, విగ్రహ కమిటీ వారు, వారి కమిటీలోని అందరితో కలిసి ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరిగేలా చూసుకోవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడికొండ ఎస్సై రాజబాబు, పోలీస్ సిబ్బంది, గణేష్ మండప నిర్వాహకులు, డీజే ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, సెప్టెంబర్ 11, 2024






గ్రూప్ వన్ అధికారి నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ వరకు ఎదిగిన అసాధారణ ప్రభుత్వ ఉన్నతాధికారి **చిట్ల పార్థసారథి.** జిల్లా కలెక్టర్ గా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా అందించిన సేవలు దేశంలోనే ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. గత నాలుగేళ్లుగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని సమర్థవంతంగా నడిపించిన ఘనుడు. ఆ పార్టీ, ఈ పార్టీ అని తేడా లేకుండా అందరి మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రభుత్వ పాలనలో నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం కలిగిన పార్థసారథి అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్నారు.


గడ్డం కేశవమూర్తి

# విజయ సారథి పార్థసారథి



- **బహుముఖ ప్రజ్ఞాశాలి**
- **ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం**
- **సమర్థతే ఆయన విజయ రహస్యం**
- **సక్సెస్ కమిషనర్ గా గుర్తింపు**

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారథి 2024 సెప్టెంబర్ 9న పదవీ విరమణ పొందారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి అయిన ఆయన 2020 సెప్టెంబర్ 9న కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్ల పాటు సమర్థవంతంగా పనిచేశారు. మొదట మూడేళ్ల పదవి కాలమే ఉన్నా... ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది. పార్థసారథి హయాంలో గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరిగాయి. అలాగే సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్ పీటీసీలకు ఉప ఎన్నికలు జరిపించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సక్రమంగా జరిపించి రికార్డ్ సృష్టించారు. గత నాలుగేళ్లుగా ఆలోచనలు పంచుతూ.. ప్రజల్లో అవగాహన కల్పించారు. లక్ష్యం మంచిదైతే సవాళ్లు ఎన్నైనా లక్ష్య పెట్టాల్సిన అవసరం లేదని.. గమ్యం చేరేందుకు కావలసిందల్లా దృఢ సంకల్పం మాత్రమేనని నమ్మిన ఆయన కృతనిశ్చయంతోనే ముందుకెళ్లారు. ఈ ఏడాది స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇంకో ఏడాది ఆయననే కొనసాగిస్తారని అందరూ భావించినా ప్రభుత్వం కొత్త కమిషనర్ నియామకం జరపాలని నిర్ణయించడంతో ఆయన పదవీ విరమణ చేశారు.

## సమూల మార్పులు...

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నాలుగేళ్లు పనిచేసిన చిట్ల పార్థసారథి తన పదవీకాలంలో అనేక మార్పులు తీసుకొచ్చారు. దివంగత భారత ఎన్నికల ప్రధాన అధికారి టీఎన్ శేషన్ ను ఆదర్శంగా తీసుకున్న ఆయన రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని పూర్తిగా పటిష్టపరిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బులు, మద్యం, ప్రోత్సాహకాలు, ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థలకు సంబంధించిన చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ క్షణాన ఎన్నికలు నిర్వహించిన అందుకు తగ్గట్టుగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశారు. అఖిలపక్ష పార్టీలతో సన్నాహక సమావేశాలు నిర్వహించిన పార్థసారథి ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేశారు. ప్రాదేశిక నియోజకవర్గాల ఏర్పాటు, పోలింగ్ బూతుల గుర్తింపు, ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల మెటీరియల్ ను సిద్ధం చేశారు. తన మాస్టర్ మైండ్ తో క్షేత్రస్థాయి అవసరాలు తీర్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించారు. గతంలో కూడా స్థానిక సంస్థల ఉప ఎన్నికలను సక్రమంగా జరిపించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా రీపోలింగ్ కు అవకాశం ఇవ్వకుండా రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కూడా స్థానిక సమరానికి... వాటి నిర్వహణ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు ఓటర్ల జాబితా తయారు చేయించారు. ఈ క్రమంలోనే ఆయన పదవీ కాలం ముగిసింది.

## ప్రజా సేవకుడు..

ఆర్మూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన చిట్ల పార్థసారథి పేద విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ ముందుంటారు. తల్లిదండ్రులు దివంగత చిట్ల ప్రమీల–జీవన్ రాజ్ పేరిట 2008లో ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాను విద్యను అభ్యసించిన ఆర్మూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి ఏటా తల్లిదండ్రుల పేరిట బంగారు పతకాలు అందజేస్తున్నారు. అలాగే నిరుపేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, దుస్తులు పంపిణీ చేయడంలో ముందున్నారు. అలాగే విద్యార్థుల్లోని ప్రేమ, ఆప్యాయతలను గుర్తించిన ఆయన వాళ్లతో కలిసి భోజనం చేస్తారు. తారతమ్యాలు చూపరు. మంచికి మారుపేరుగా నిలిచిన ఆయన అందరిని ఆదరిస్తూ సేవా తత్పరుడిగా పేరు గడించారు. పేదరికం వెక్కిరించినా.. పరిస్థితులు ఎదురు నిలిచినా.. బాగా చదువుకుని తమ కాళ్లపై తాము నిలబడాలని ఆయన ప్రోత్సహిస్తారు. ఆర్మూర్ ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తి జ్వాల నింపుతున్నారు. విద్య, అంకితభావాలతోనే సౌభాగ్యానికి రాచ బాటలు నిర్మించగలం. నిరంతర శ్రమ, సడలని పట్టుదలలే లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలకంగా నిలుస్తాయి. కలలను నిజం చేసుకోవాలంటే.. అవి సహకారం అవుతాయని ముందు మనం గట్టిగా విశ్వసించాలంటారు పార్థసారథి. విద్యాదాతగా ఎనలేని సేవలు అందిస్తున్న ఆయన సమాజ సేవకుడిగా ప్రశంసలు అందుకుంటున్నారు.

## నాన్నే నా గైడ్..

నేను మధ్యతరగతి బిడ్డను. పెరిగిన వాతావరణంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. దీనికి తోడు మెడిసిన్ లో నాకు సీటు రాలేదు. ఇవన్నీ నాలో ఆత్మ న్యూనతను పెంచాయి. మా నాన్న దివంగత జీవన్ రాజుకు చదువు అంటే ఇష్టం. నన్ను బాగా చదివించి సూపర్ స్పెషాలిటీ డాక్టర్ చేయాలని ఆయన కలలు కన్నాడు. నేనది నెరవేర్చలేకపోయాను. నాన్న జీవితమే నాకు గైడ్ లా ఉపయోగపడింది. పట్టుదలతో చదివి గ్రూప్ వన్ సాధించాను. నా సమర్థతను చాటుతూ గ్రూప్ వన్ నుంచి దశలవారీగా ఐఏఎస్ సాధించి నాలుగు దశాబ్దాలు వివిధ శాఖల్లో సేవలు అందించాను. నా కృషి వెనుక మా కుటుంబం, బంధువులు, స్నేహితుల సహకారం ఉంది. నా సక్సెస్ వెనుక నా సతీమణి శోభారాణి కృషి ఎంతో ఉన్నది. ముఖ్యంగా నా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన నా నాన్నే నా కార్యదక్షతకు స్ఫూర్తి!




## పదవీ విరమణ శుభాకాంక్షలతో..





## ఓటు వేయాలే..

సామాన్యుల చేతిలో వజ్రాయుధం ఓటు. ఓటు అనే రెండు అక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉంది. ఓటు వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తిస్తుంది. వ్యవస్థ మార్పుకు నాంది పలుకుతుందంటారు పార్థసారథి. ఎన్నికలు ఏవైనా ఓటును తప్పక వినియోగించుకోవాలి. బతికున్నంత కాలం ప్రతి ఒక్కరు ఓటును విధిగా ఉపయోగించుకోవాలంటారు పార్థసారథి.

# సబ్ రిజిస్ట్రార్ల ఆగని అక్రమ దందా!

**డీఐజీకి సీనియర్ జర్నలిస్టు వేముల సదానందం ఫిర్యాదు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థిర, చరాస్తులు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సబ్ రిజిస్ట్రార్లు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల్లో బహిర్గతమైంది. పూర్వ వరంగల్ జిల్లాలోని మహబూబ్ బాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీతలు ఇటీవల ఏసీబీ దాడుల్లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున అవినీతితో పాటు గోల్ మాల్ జరుగుతున్నదని భావించిన ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్లకు స్థాన చలనం కల్పించింది. అయినా సబ్ రిజిస్ట్రార్ల చేతి వాటం మారడం లేదని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కడికి పోయినా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఒకటే కాబట్టి రిజిస్ట్రేషన్ కార్యాలయాలల్లో అవినీతిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదీలా ఉండగా అనేక మంది సబ్ రిజిస్ట్రార్లు 'గాలి వచ్చినప్పుడే తూర్పార పట్టుకోవాలని'విచ్చలవిడిగా లంచాలకు తెగబడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. సబ్ రిజిస్ట్రార్లు అవినీతికి పాల్పడటం ద్వారా కోర్టుల్లో సివిల్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రముఖ లాయర్ పొరండ్ల రాజయ్య ఆరోపించారు. ఇక విషయానికి వస్తే న్యూ శాయంపేట నివాసి వెలదండి గణేష్ కుమార్ హనుమకొండకు చెందిన వేముల సదానందం వద్ద అక్కర నిమిత్తం అప్పుగా రెండున్నర సంవత్సరాల క్రితం రూ.5,00,000/-లు తీసుకున్నాడని, ఎంతకు అప్పు తిరిగి చెల్లించకుండా రహస్యంగా వెల్దండి గణేష్ కుమార్ తన ఇంటి నెంబర్ 23-6-63/ఏ గృహ సముదాయాన్ని అదే ప్రాంతానికి చెందిన వేల్పుల వేణుగోపాల్ కు విక్రయిస్తున్నట్లు తెలుసుకున్న వేముల సదానందం విక్రయదారుడు వెల్దండి గణేష్ కుమార్, కొనుగోలు దారుడు వేల్పుల వేణుగోపాల్ లపై తన బాకీ తీర్చకుండా ప్రాపర్టీ క్రయవిక్రయాలు జరుపరాదని హనుమకొండ రెండవ అదనపు జూనియర్ సివిల్ కోర్టులో అగస్టు 22న ఓఎస్ నెంబర్.729/2024 సూటు దాఖలు చేశారు. కాగా, కోర్టు అగస్టు 23న సూటును రిజిస్టర్ చేస్తూ ఐఏ నెంబర్ 482/2024 కేటాయించింది. ఈ మేరకు కోర్టు సదరు వెల్దండి గణేష్ కుమార్, వేల్పుల వేణుగోపాల్ లకు నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రాపర్టీ అటాచ్ మెంట్ సూటుకు సంబంధించిన జిరాక్స్ కాఫీలు జతపర్చుతూ లిఖితపూర్వకంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని ఫిర్యాదు చేసినట్లు వేముల సదానందం తెలిపారు. అందుకు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ జె.రాం నరసింహారావు అక్నాలడ్జిమెంట్ కూడా ఇచ్చారు. ఈ కేసు ఈ నెల 5న వాయిదా ఉండగా కోర్టు నోటీసులు అందుకున్న సదరు వ్యక్తులు కోర్టుకు హాజరు కాలేదు. దీంతో జడ్జి ఎక్స్ పార్టీ ఆర్డర్ జారీ చేశారు. ఈ విషయాన్ని ఈ నెల 6న ఎక్స్ పార్టీ ఆర్డర్ కాఫీతో సహా హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ కు అందజేసినట్లు వేముల చెప్పారు. అందుకు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ జె.రాంనరసింహారావు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సదరు వ్యక్తులు వస్తే సమాచారం ఇస్తామని తన సెల్ నెంబర్ కూడా నోట్ చేసుకున్నట్లు వేముల తెలిపారు. అంటే ఈ నెల 6 వరకు రిజిస్ట్రేషన్ జరుగలేదని అర్థమైందని వేముల తెలిపారు. తాను పూర్తిగా సబ్ రిజిస్ట్రార్ ను నమ్మకుండా ప్రతిరోజు వెల్దండి గణేష్ కుమార్ చెందిన గృహ సముదాయం నెంబర్ 23-6-63/ఏ రిజిస్ట్రేషన్ దొడ్డిదారిన జరిగిందా అని ఆన్ లైన్ లో చెక్ చేసినట్లు వేముల తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 9న ఆన్ లైన్ లో చెక్ చేయగా వేల్పుల వేణుగోపాల్, వేల్పుల కవితలపై అగస్టు 31న మార్టిగేజ్ అయినట్లు చూపించిందని, అంటే అంతకు ముందే రిజిస్ట్రేషన్ చేశారని, ఇది ముమ్మాటికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గోల్ మాల్ జరిగిందని వేముల ఆరోపించారు. అయినప్పటికి సర్టిఫైడ్ కాఫీ కోసం ఈ నెల 10న ధరకాస్తు చేసుకున్నానని, అయితే డాక్యుమెంట్స్ అందుబాటులో లేవని కార్యాలయం అధికారులు తెలిపారని వేముల వివరించారు. కోర్టులో కేసు ఉన్న దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ పెద్దఎత్తున అవినీతికి పాల్పడి పాత తేదీల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగించినట్లు అర్థమవుతున్నదని వేముల ఆరోపించారు. ఈ విషయంలో పూర్తి విచారణ జరిపించి హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ పై తగు చర్యలు తీసుకొని అక్రమంగా చేసిన రిజిస్టేషన్ ను రద్దు చేయాలని రిజిస్ట్రేషన్, స్టాంపులు డిపార్ట్ మెంట్ డీఐజీ ఇంచార్జి డీఆర్ సుభాసినికి బుధవారం ఫిర్యాదు చేసినట్లు వేముల ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె అందుబాటులో లేకపోయినప్పటికి తన ఫిర్యాదును వాట్స్ ఆప్ ద్వారా పంపమని కోరారని, తన ఫిర్యాదు అందుకున్న ఆమె పరిశీలిస్తానని హామీ ఇచ్చారని వేముల తెలిపారు.



# పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం

**మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మత్తు పదార్థాల వినియోగంతో జరుగుతున్న పరిణామాల నివారణ కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టేవాడలో సీఐ డాక్టర్ గోపి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.అరుణ అధ్యక్షతన బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ డాక్టర్ గోపి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ నిత్యజీవితంలో నేటి సమాజంలో గంజాయి మాదకద్రవ్యాల వినియోగం పెరిగిపోతుందన్నారు. దీని ప్రభావం పిల్లల మీద, ముఖ్యంగా పాఠశాల స్థాయిలోని పిల్లల మీద ఏ విధంగా పడుతుందో అవగాహన కలిగించారు. పిల్లలు చదువు విషయంలో చురుకుగా ఉండాలని, ఎలాంటి చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని సూచించారు. నిత్యజీవిత సంఘటనలు ఉదాహరిస్తూ అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవులపల్లి కిరణ్ కుమార్, ప్రభాకర్, చౌకత్ అలీ, సుదర్శన్ పాల్గొన్నారు.



# సార్వత్రిక విద్య ఎంతో సులభమైనది

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, ఓపెన్ స్కూల్స్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టిసింగ్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్ లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్ ను ఇంచార్జి హెచ్ఎం ఎం.వీరభద్రం, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ గుజ్జ వెంకటేశంలతో కలిసి ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ రావు ఆవిష్కరించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్ లైన్ లో సంబంధిత రుసుం చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. అపరాధ రుసుం ఎస్సెస్సీకి రూ.100, ఇంటర్ కు రూ.200లతో ప్రవేశాలకు చివరి తేదీ అక్టోబర్ 3వరకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లి శ్రీనివాసులు, వల్లపురెడ్డి నరేందర్ రెడ్డి, ఏ.వెంకటేశ్వర్లు, సమ్మయ్య, సునీత, కమలశ్రీ, ఛత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు నిజమైన మార్గదర్శకులు

- **ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి**
- **లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా ఉప గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమాజంలో ఎన్ని వృత్తులు ఉన్నా ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా ఉప గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య అభిప్రాయ పడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ థౌజండ్ పిల్లర్స్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వరంగల్ మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయులు, జర్నలిస్టులకు జరిగిన సత్కార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. తల్లిదండ్రుల తరువాత విద్యర్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత అధ్యాపకులు తీసుకుంటారని, వారిని మహోన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి విశేషమైన కృషి చేస్తారని తెలిపారు. ప్రతి ఏటా సెప్టెంబరు 5న జరిగే ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వివిధ శాఖలు అత్యుత్తమ సేవలందిన ఆచార్యులను సత్కరిండం గొప్ప చర్యగా అభివర్ణించారు. సభాధ్యక్షుడు లయన్స్ క్లబ్ థౌజండ్ పిల్లర్స్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ సంస్థ విద్యా రంగంతో పాటు ఇంజినీరింగ్, జర్నలిజం రంగాలలో విశేష కృషి చేసిన 28 మందిని గుర్తించి సత్కారాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహకారాన్ని అర్యా ఎయిడెడ్ పాఠశాలకు చెందిన గుజ్జారి రమేశ్ సోదరులు అందించారని వివరించారు. జ్యోతిబా పూలే ఆశ్రమ పాఠశాలల ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతే ధ్యేయంగా పనిచే అధ్యాపకులు నిజమైన మార్గదర్శకులు అభివర్ణించారు. రెండవ జిల్లా ఉపగవర్నర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఎదురైనా ఉపాధ్యాయులు తమ విద్యార్థులను సొంత కుటుంబంగా భావించి ఆదర్శవంతమైన విద్యార్థులగా తీర్చిదిద్దే మహోన్నతమైన వ్యక్తులు అధ్యాపకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నాయకులు కోదండపాణి, కళాశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, క్లబ్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ లయన్స్ పీవీ మదన్ మోహన్, చంద్రశేఖర్, రమేశ్ దిడిగల, ప్రొ.దయాకర్ రావు, డా.రాజేశ్వరి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుంచే

**చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నాడు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి నుండే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు గాజులు, చీరలు వేసుకోవాలన్న కౌశిక్ రెడ్డి మాటలపై వెంకట రమేష్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గాజులు, చీరల సంస్కృతి హుజురాబాద్ నియోజకవర్గం నుంచి ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారని అందుకు కౌశిక్ రెడ్డి సిద్ధంగా ఉండాలని వెంకట రమేష్ అన్నారు.